ప్రజాశక్తి
బుధవారం 13 ఆగస్టు 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





సమస్యలకు సత్వర పరిష్కారం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, దానికి తగ్గట్లు అధికారులు అందరూ పనిచేసి కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ..అనంతరం ప్రజల దగ్గర నుంచి అర్జీలను స్వీకరించారు.. ఈ అర్జీలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, ఎంపీపీ ఇంటూరి సుశీల, జెడ్పిటిసి తొట్టెంపూడి అనసూయ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు..

కాంగ్రెస్ అధికార ప్రతినిధి నారపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నెల్లూరు : రాజ్యాంగం ప్రసాదించిన ఓటు సమానత్వ హక్కు చోరీకి గురవుతోందని, దేశంలో మోడి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించి ప్రశ్నిస్తే, 300 మంది ఎంపీలతో కలిసి శాంతియుత నిరసన చేస్తే అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులను సూచిస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన ఎలక్షన్ కమిషన్ బిజెపి జేబు సంస్థగా మారిం దని, అక్రమంగా దొంగ ఓట్ల ద్వారా గెలవడం బిజెపికి అలవాటుగా మారిందన్నారు.

'సర్వేపల్లి'ని నెల్లూరులో ఉంచాలి

గత వైసిపి ప్రభుత్వం అసంబద్ధంగా జిల్లాల పునర్విభజన చేసి, 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న గూడూరు తిరుపతి జిల్లాలో, కందుకూరు నెల్లూరు జిల్లాలో చేర్చడం వంటి చర్యలతో ప్రజలను అస్తవ్యస్త పరిచిందన్నారు. దీనికి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పారని నారపురెడ్డి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని గూడూరు జిల్లాలో చేర్చుతామని వచ్చిన వార్తలతో ప్రజల్లో అయోమయం నెలకొందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రికి కాంగ్రెస్ తరపున లేఖ రాస్తున్నట్లు తెలిపారు.

18న 'చలో కరేడు'

ప్రజాశక్తి-నెల్లూరు

బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదిన చలో కరేడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదిలో మూడు పంటలు పండే భూములను కేంద్ర ప్రభుత్వ వత్తిళ్లకు తలొగ్గి ఇండో సోల్ పరిశ్రమ నిర్మాణానికి అవసరమైన భూములు రైతుల నుంచి సేకరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అన్యాయమన్నారు. గ్రామ సభలో ప్రజలు, రైతులు, మత్స్యకారులు ఒక్క సెంటు భూమి అయినా ఇచ్చేది లేదని చేసిన ఏక వాక్య తీర్మానానికి జిల్లా అధికార యంత్రాంగం కట్టుబడి ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు, మేధావులు, రైతులు, మత్స్యకారులు పాల్గొని చలోకరేడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

స్విగ్గీ వర్కర్‌పై దాడి అమానుషం : డివైఎఫ్ఐ



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని మురళీ కృష్ణ హోటల్ ఖుంది స్విగ్గీ వర్కర్‌పై దాడికి పాల్పడటం అమానుషమని ఈ దాడికి పాల్పడిన వారిని పోలీసులు తక్షణమే అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం నగరంలోని డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి. రమణ మాట్లాడుతూ బాగా చదువుకున్నప్పటికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేని కారణంగా, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, తమ కుటుంబ పోషణ నిమిత్తం ఎక్కువ మంది యువత స్విగ్గీ, జుమాటో, బ్లింక్ ఇట్, బిగ్‌బాస్కెట్ వంటి యాప్స్ ద్వారా గిగ్ వర్కర్స్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా కష్టమర్లకు సమయానికి వారు ఆర్డర్ చేసిన ఆహార పదార్థాలు అందజేయడంలో కీలక భూమికను పోషిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి మురళీకష్ణ హోటల్ యాజమాన్యం స్విగ్గీ వర్కర్ నాగరాజుపై దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని డివైఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, భవిష్యత్తులో గిగ్ వర్కర్స్‌పై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్విగ్గీ వర్కర్ రాజేష్ మాట్లాడుతూ,హోటల్ యాజమాన్యం తమ రైడర్‌పై చేసిన దాడిని ఖండించారు. తాము తమ ఖర్చులతో బైక్, ఫోన్, పెట్రోల్ వంటి అవసరాలు నెరవేర్చుకుంటూ తమ వంతు సేవ చేస్తున్నామని పేర్కొన్నారు.హోటల్ యాజమాన్యం తమ తప్పు గ్రహించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి.పి. నరసింహ నరేంద్ర, స్విగ్గీ వర్కర్స్ మహేష్, శ్రీకాంత్ ఉన్నారు.



పి4 కార్యక్రమంపై అవగాహన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రయివేటు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) కార్యక్రమంలో అభివద్ధి చెందిన వ్యాపార కుటుంబాలు భాగస్వాములు కావాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆకాంక్షించారు. పి 4 కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు జైన్ గోల్డ్, ఖజానా జ్యువెలర్స్, న్యూ ఆంధ్ర జ్యువెలర్స్, జైన్ సిల్వర్ ప్యాలెస్ నిర్వాహకులను కమిషనర్ కలిసి మాట్లాడారు. లో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిచరణ్, రైతులు పాల్గొన్నారు.

కరేడులో 'పల్లె నిద్ర'

ప్రజాశక్తి - ఉలవపాడు : కరేడు, పెద్దపల్లెపాలెం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి రామాయపట్నం పోస్టల్ సెక్యూరిటీ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామాయపట్నం పోస్టల్ సెక్యూరిటీ పోలీస్ సిఐ జి శ్రీమన్నారాయణ ఆదేశం మేరకు ఎస్‌క్మి మస్తాన్ షరీఫ్ గ్రామ కాపులతో, ప్రజలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లా డుతూ సముద్ర తీర ప్రాంత గ్రామాలలో కొత్త వ్యక్తుల కదలికలు గమనిస్తూ ఉండాలని సూచించారు.

'ఉపాధి' పనులు తనిఖీ


ప్రజాశక్తి -గుడ్లూరు : ఉపాధి హామీ పనులు దగ్గర పర్యవేక్షణ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, స్థానిక ఉపాధి హామీ అధికారులపై ఎపిడి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరి బదులు ఒకరు పనికి రావటం పనులు కూడా తూతూ మంత్రంగా చేయడ మే కాక ఉపాధి హామీ పనులకు హాజరు కాని వారి పేర్లు కూడా రికార్డులు నమోదు చేయడం స్పష్టంగా కనిపిస్తుందని ఏపిడి అన్నారు. స్థానిక ఎనర్జీ ఎస్ కార్యాలయంలో ఏపిడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎపిఒ వెంకటేశ్వర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్: నెల్లూరు రాంజీ నగర్ లోని వైసిపి సిటీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ సిటీ ఇన్‌ఛార్జి, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 15వ డివిజన్ యువత లోకేష్ అజయ్ గుణవంతు ఆధ్వర్యంలో 100 మందికి పైగా యువకులు వైసిపిలో చేరారు పార్టీలో చేరిన వారికి చంద్రశేఖర్ రెడ్డి కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. సాయి, భాను, సాగర్, భాష, సుఖేష్ సుదీర్ ఉన్నారు

చైతన్య కృష్ణకు అభినందనలు



ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చైతన్య కృష్ణ రాష్ట్రస్థాయిలో రజత పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కె.జనార్ధన్ రావు తెలిపారు.ఈనెల 9, 10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న యస్. చైతన్య కృష్ణ షాట్ పుట్ లో రెండో స్థానం సాధించి రజత పతకం కైవసం చేసుకున్నట్లు పాఠశాల వ్యాయామ అధ్యాపకుడు ఓగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. ఆ విద్యార్థిని ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ ఆర్ సుధాకర్ తదితరులు అభినందించారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను తొలగించేలా చర్యలను చేపట్టాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక శోధన్ నగర్, శివగిరి కాలనీ, జాకీర్ హుస్సేన్ నగర్, మైపాడు గేట్ సెంటర్, రంగనాయకులపేట పినాకిని పార్క్ తదితర ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు. నెల్లూరు నగరపాలక సంస్థ మాజీ మేయర్ ఎన్. భాను శ్రీ , ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ రహంతు జానీ, టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ హిమబిందు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాలతో నగరంలో యువతకు, ప్రజలకు హెచ్ఐవి, సుఖవ్యాధులు, మత్తుమందులు సేవించడంవల్ల వల్ల కలిగే అనర్థాలపట్ల అవగాహన కల్పించే క్రమంలో రెండు నెలల ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ప్రభుత్వ బిఈడి కళాశాల వరకు,అక్కడ నుంచి తిరిగి మరలా డిఎంహెచ్ఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. యువత , ప్రజలలో హెచ్ఐవి, సుఖవ్యాధులు, మాదకద్రవ్యాల సేవించడం కలిగే అనర్థాలను వివరించి వాటికి దూరంగా ఉండాలన్నారు. తద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. జిల్లా మలేరియా ఆఫీసర్, ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది ఉన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఓ

మున్సిపల్ కార్మికుల నిలిపివేత సరికాదు..

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : మున్సిపల్ కార్మికులు అనేక ఏళ్ల నుంచి పనిచేస్తుంటే రిటైర్మెంట్ పేరుతో నిర్ధాక్షిణ్యంగా 93 మంది కార్మికులను పని నుంచి నిలిపివేయడం సరికాదని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ పేర్కొంది. మంగళవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నగర 3వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అమరవీరుల పతాకాన్ని సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు . సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే పెంచల నరసయ్య మాట్లాడారు.రిటైర్మెంట్ పేరుతో ఇటీవల నిలిపివేసిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించేంతవరకు వారిని పని లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలు తీసుకుంటున్న మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయకపోవడం సరైన చర్య కాదన్నారు. ఈ మహాసభలకు ఆర్ఎం సునీల్ కుమార్ అధ్యక్షత వహించారు.

నూతన కమిటీ ఎన్నిక



మహాసభల అనంతరం 75 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. 18 మంది ఆఫీస్ బేరర్స్ గా ఎన్నికైనట్లు ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా సిహెచ్ మనోజ్ కుమార్ కార్యదర్శిగా ఎం అశోక్ ట్రెజరర్ గా మట్టిపాటి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు ,సిఐటియు నగర అధ్యక్షులు అత్తిమూరి శ్రీనివాసులు, ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బి, నగర కార్యదర్శి కత్తి పద్మ సిఐటియు నగరనాయకులు పి సూర్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి కామాక్షమ్మ,రూరల్ అధ్యక్ష కార్యదర్శులు దేశ మూర్తి,సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు : ఎఐఎస్ఎఫ్ 90 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక టిఆర్ఎస్ జూనియర్ కళాశాల వద్ద కందుకూర్ నియోజకవర్గ ఎఐఎస్ఎఫ్ కన్వీనర్ మెండ హర్ష ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు ఆయన మాట్లా డుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు విద్యార్థులకు ఉపయోగపడే విద్యా చట్టాలు తీసుకురావడంలో ప్రభుత్వాలపై పోరాడుతూ హాస్టల్ విద్యార్థి సంస్థల పైన నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. తేజ, మురళి విద్యార్థులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో 17 మందికి ఉద్యోగున్నతులు, ఇద్దరికీ కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధాకారి జె. మోహన్ రావుతో కలిసి అందజేశారు. సెప్టంబరు, 2021 నుండి ఇప్పటి వరకు 137 మంది ఉద్యోగులకు వివిధ హోదాలలో పదోన్నతులు కల్పించామని అదే విధంగా 83 మందికి నియామకపు ఉత్తర్వులు ఇచ్చామని తెలిపారు.

కేన్సర్ కేర్ హెల్ప్‌లైన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : దేశంలోనే తొలిసారిగా క్యాన్సర్ కేర్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను నగరంలోని అపోలో వైద్యశాలలో ఏర్పాటు చేసినట్లు ఆ వైద్యశాల డైరెక్టర్ డాక్టరు శ్రీరామ్ సతీష్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని అపోలో వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో క్యాన్సర్ కేర్ హెల్ప్ లైన్ సెంటర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అపోలో వైద్యశాలలో 24 క్యాన్సర్ బాధితులకు వైద్యసేవలందించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ప్రారంభించామన్నారు. క్యాన్సర్ నివారణ కోసం విశేష కషి చేస్తున్న అపోలో హాస్పిటల్స్, సామాజిక బాధ్యతగా దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. డాక్టరు జి.వి.వి ప్రసాద్, డాక్టర్ హరిత మాట్లాడారు.

అభివృద్ధిని అడ్డుకోవాలనుకోవడం మూర్ఖత్వం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : అభివృద్ధిని అడ్డుకునేందుకు కొంతమంది ప్రయత్నించడం సిగ్గుచేటని, వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా, వాటిని దాటుకుని కందుకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పట్టణంలోని గుర్రంవారిపాలెం డంపింగ్ యార్డ్ వద్ద మంగళవారం ఘన వ్యర్థాల బయోమైనింగ్ చెత్త శుద్ధీకరణ ప్రక్రియను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు... ఎన్నో దశాబ్దాలుగా పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు చెప్పారు.



ఘన వ్యర్థాల బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా చెత్తను రీసైక్లింగ్ చేసి, త్వరలోనే ఇక్కడ నుంచి చెత్తను పూర్తిగా తీసివేసేలా పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరు వచ్చినప్పుడు కూడా ఇదే సమస్యపై హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చెత్త రీసైక్లింగ్ కార్యక్రమం వేగంగా జరుగుతుందని తెలిపారు. మంత్రి నారాయణకు కందుకూరు పట్టణ ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కె. అనూష, మున్సిపల్ డిఇ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, నార్నె రోశయ్య ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

జిల్లా వ్యాపితంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆరోగ్యశాఖ డైరెక్టర్ కె.పద్మావతి పిలుపు నిచ్చారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నగరంలోని వైవిఎం ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను మింగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టరు ఖాదరవల్లి, ఎన్‌సిడి , ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టరు యశ్వంత్, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఆగస్టు 12న జాతీయ నులిపురుగుల నివారణాదినోత్సవాన్ని పురస్కరించుకోని జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీల్లో నులి పురుగుల వల్ల కలిగే అనర్థాలను వివరించి, వాటి నివారణకు మందులు అందజేసి మింగించారు. "ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నుల్లీపురుగులను నిర్మూలిద్దాం" అనే నినాదంతో ఈ కార్యక్రమం ముగించారు. బుజబుజనెల్లూరు ప్రాంతంలోని శేషు ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, శేషు స్కూల్ కరస్పాండెంట్ బోనబోయిన ఆదిశేషు, పిహెచ్‌పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ షేక్ రసూల్, జిల్లా పిహెచ్‌పి నాయకులు శాఖవరపు వేణ తదితరులు పాల్గొన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ సి.ఓ టీ. తిరుపతయ్య, ఎం.ఓ షేక్ జునైన్ సిద్ధిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాజా రహమతుల్లా, ఉపాధ్యాయులు, ఏఎన్ఎమ్ ఈ. స్వరూప, ఆశా వర్కర్లు కే. సునీత, ఏ. వాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

కళాశాల విద్యాశాఖ వారి ఆదేశాల మేరకు టి.ఆర్.ఆర్.గవర్నమెంట్ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరులో జాతీయ నులి పురుగుల నివారణోత్సవాన్ని ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.నులి పురుగుల వల్ల పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడు తుంటారు. ఈ నేపథ్యంలో వాటిని నిర్మూలిం చడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (డీ వార్మింగ్ డే) ప్రాముఖ్యత గురించి కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ ఎం రవి కుమార్ మాట్లాడారు. కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీహరి, హిందీ లెక్చరర్, రాఘవరావు లైబ్రేరియన్ బ్రహ్మయ్య కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కరుణకుమార్, కళ్యాణి తదితర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.



కందుకూరులో..

సైదాపురం : నులి పురుగులను నివారించి ఆరోగ్యంగా ఉందామని సైదాపురం మండలం వైద్యాధికారిణి శ్రావణి, పిలుపునిచ్చారు నులిపురుగుల లోపం ఉన్న పిల్లలు పోషకాహార లోపం రక్తహీనతతో ఇబ్బంది పడతారు అని పేర్కొన్నారు. గురించర్ల పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండలంలోని ఎంపిపి స్కూల్ హైస్కూల్ అంగన్‌వాడీ పాఠశాలలో మోడల్ స్కూలు పాఠశాలల్లో స్థానిక పీహెచ్ సిబ్బంది మంగళవారం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసినట్లు పీహెచ్ వైద్యాధికారిని మణిదీపిక తెలిపారు వైద్యాధికారిని మణిదీపికతో పాటు సిహెచ్ఓ శివరామయ్య ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా గుడ్లూరు మండలంలో వైద్య అధికారిని ఎల్ సాయి ప్రియాంక రమ్య రెడ్డి ఆధ్వర్యంలో 5726 మంది చిన్నారులకి నులిపురుగులు నివారణ మాత్రలు మంగళవారం పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



సైదాపురంలో...

హామీలను నెరవేర్చాలి



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు నగరం : ఎన్నికల్లో వడ్డెరలకు ఇచ్చిన హామీలను, కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని, ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.దయాకర్, జిల్లా అధ్యక్షులు కె.వెంకటేష్ కోరారు. స్థానిక జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరలు మట్టిపని, క్వారీలలో, గుట్టలలో, కొండలు, బండలు పగలగొట్టడం తదితర చేతి వృత్తులను చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు.వడ్డెరలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చేల తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు నగరం : విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాల నివారించేలా అవగాహన కల్పించాలని, దుత్తలూరు మండల ఎస్ఐ ఆదిలక్ష్మిని, న్యాయవాది ఇర్ల న్యాయవాది కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారుచేశారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, నేర నియం త్రణకు చర్యలు చేపడుతూ, ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాల పై అవగాహన కలిగి, విద్యనభ్యసిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-నెల్లూరు నగరం : నాయీబ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను, ప్రభుత్వం ఇచ్చిన సందర్భంగా మంగళవారం, సిఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నాయీ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో, స్థానిక నర్తకి సెంటర్ కూడలీ ప్రాంతంలో, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్.అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, చెంచల్ బాబు యాదవ్, కప్పిరి శ్రీనివాసులు, నాయీ బ్రాహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల గురుస్వామి పాల్గొన్నారు.



'డిబిఎస్'లో యువజన దినోత్సవం

ప్రజాశక్తి-కావలి : స్థానిక డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో ఆవరణంలో మంగళవారం "అంతర్జాతీయ యువజన దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ ఈ యువజన దినోత్సవం మే 12న మొదటి వేడుకగా ఆగస్టు 12వ తేదీ నాడు ఐక్యరాజ్యసమితి అధికారికంగా ఈ దినోత్సవం యువత సమస్యలపై అవగాహన పెంపొందించడానికి విద్యార్థుల హక్కుల కోసం వాదించటానికి, సామాజిక అభివృద్ధిలో వారి చురుకైన భాగస్వామ్యులను ప్రోత్సహించడానికి ఇది ఒక మంచి పరిణామం అని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 12న ప్రపంచం అంతటా అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని జరుపుకొంటూంటాము, దానిని 1999లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు, కళాశాల పరిపాలన శాఖ అధికారి రమేష్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కలిగిరిలో హర్‌ఘర్ తిరంగా..

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరిలో మంగళవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం నుండి కలిగిరి సెంటర్ వరకు హైస్కూల్ విద్యార్థులతో మానవహారంగా నిలబడి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గిరీష్ మాట్లాడుతూ ప్రతీఒక్కరూ జాతీయతను చాటేందుకు ఇంటి ముందు జాతీయ జెండాను ఎగుర వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, పూసాల వెంగసాయుడు, బాసం నరసింహ నాయుడు, చీమల తాతయ్య, డబ్బుగుంట మాలకొండయ్య, కిలారి కొండయ్య నాయుడు, కోట మహేశ్వరరావు,సత్యం, వీఆర్ఓలు, వీఆర్ఏలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విజయవంతంగా శిక్షణ తరగతులు



ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం, కొత్తపల్లి గ్రామంలో వై.మాధవరావు మెగా బి.ఆర్.సి సెంటర్ లో 11వ తేదీ నుండి, 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న బి.ఆర్.సి. యజమానులకు బాపట్ల, పల్నాడు, ఒంగోలు, గుంటూరు, నెల్లూరు రీజియన్ సిబ్బందికి ఈ సెంటర్ లో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, కావలి ఎ.డి.ఎస్.హెచ్ నాగరాజు, ఆడిషనల్ డి.పి.ఎం.మునిరత్నం, ఎస్.పి.ఎం.యు. టీం మన్నోహన్ ఆధ్వర్యంలో మెగా బి ఆర్ సి సెంటర్ తరగతులు ప్రారంభించారు. ముందుగా డిపిఎం రాజ్ కుమార్ మాట్లాడుతూ బి.ఆర్.సి. సెంటర్ విధులు, బాధ్యతలు వివరించారు. 365 డేజ్ పాటించడం వల్ల కలుగు ప్రయోజనాలు తెలియజేశారు. మునిరత్నం సర్టిఫికేట్ సూత్రాలు వివరించారు. ఐదు జిల్లాల బిఆర్సి యజమానులు, గ్రామ రైతులు, ఎపిఎస్ఎస్ఎఫ్ సిబ్బంది మెంటార్ కళావతి, ఎం టి భవాని, హెచ్. ఎస్.ఎఫ్.ఎఫ్ సుధ, మాల్యాద్రి, ఐసిఆర్పిలు ప్రభాకర్, స్వర్ణ పాల్గొన్నారు.

విజ్ఞాన దీపాలు.. గ్రంథాలయాలు



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : విజ్ఞానాన్ని పెంచి ప్రతిఒక్కరిని ఉన్నతమైన విలువలు, వ్యక్తిత్వం వైపు నడిపే దారి దీపాలు గ్రంథాలయాలని బుచ్చిరెడ్డిపాళెం గ్రంథపాలకాధికారి అల్లాడి నరసింహారావు, గ్రంథాలయ రత్న పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమ పితామహుల ఎస్.ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. విశ్వ జ్ఞానాన్ని వీక్షించే అవకాశం గ్రంథాలయాల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ప్రతిఒక్కరూ గ్రంథాలయానికి వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలు వార్తాపత్రికలు చదివి ఏకాగ్రత, జ్ఞానశక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగాపు శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి లైబ్రరీ సందర్శన చేసి పుస్తకపఠనంపై దృష్టి సారిస్తే వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ ప్రసూన తెలియజేశారు. కోవూరు మండలం నేతాజీనగర్లోని వైకే ఆదిలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం లైబ్రరీ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నేషనల్ లైబ్రేరియన్స్ డే సందర్భంగా ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ ప్రసాద్. మధుసూదన్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి



ప్రజాశక్తి-కోవూరు : ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకుల అనిత అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ- పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర ఈ -పంట నమోదు చేసుకోవాలన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల, పడమటికంభంపాడు గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయాధికారిణి ఈ తేజకుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలలో జింక్ లోపాన్ని గమనించామని జింక్ లోపం వరి నాటిన 4 లేక 6 వారాలలో కనిపిస్తుందన్నారు. వరి మొక్కలో పై నుండి 3 లేదా 4వ ఆకులలో ఈ లోపం కనిపిస్తుందన్నారు. ఆకు మధ్య ఈనె అడుగుభాగం పాలిపోయి ఉంటుందని, ఈ లోపం తీవ్రమైనప్పుడు ముదురు ఆకు చివర తుప్పు మచ్చలు ఏర్పడి ఆకులు పెళుసుగా తయారు అవుతాయన్నారు. ఈ లక్షణాల గమనించిన వెంటనే జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల ద్రావణాన్ని పిచికారి చేయాలి అవసరమైతే వారం రోజుల వ్యవధిలో మరొకసారి పిచికారి చేసీజింక్ లోపాన్ని నవరించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని కె.కృష్ణవేణి, వి.ఎ.ఏ జ్యోత్స్న పాల్గొన్నారు.

గోపసాని ప్రసాద్‌కు ఎంఎల్ఎ నివాళులు



ప్రజాశక్తి-కావలి : స్థానిక టీచర్స్ కాలనీకి చెందిన గోపసాని ప్రసాద్ మంగళవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రసాద్ నివాసానికి చేరుకొని ఆయన భౌతిక కాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమం లో 30వ వార్డు టిడిపి నాయకులు, స్థానిక వార్డు నాయకులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలుగ్రామాల రైతులు 654బేళ్లను వేలానికి తీసుకురాగా వీటిలో 286 బేళ్లను పలు కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 346బేళ్లను తిరస్కరించారన్నారు. వాటిలో ఎన్ఎస్ 148, ఎన్ఓ 169, ఆర్ఆర్ 14, నిఆర్ 15నిన్నాయని తెలిపారు. అధిక ఐదున్నరా ఉన్న 22బేళ్లను వేలానికి అనుమతించలేదన్నారు. కిలోపొగాకు గరిష్ట ధర రూ.280కాగా కనిష్ట ధర రూ.140లు, సగటుధర రూ.216.69, ఈవేలంలో 10మంది కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నట్టు తెలిపారు.

వైభవంగా కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-కోవూరు : అంజనేయ స్వామి వారి పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని కమనీయంగా నిర్వహించారు. ఋత్వికులు శ్రీకాంతాచార్యులు, రాఘవాచార్యులు, కృష్ణమాచార్యులు, సుదర్శనాచార్యులు, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్ర స్వామి ఉన్నారు. ప్రసాద వితరణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సాయం వరదయ్య జ్ఞానకార్గం వారి కుమారుడు సాయం కృష్ణచైతన్య - శ్రావణి దంపతులు వ్యవహరించారు.

ఇళ్లకు స్మార్ట్ మీటర్లు వద్దు.. : సిపిఎం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్



సబ్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

వినియోగదారుల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించడం అన్యాయమని సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్‌రాజు అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలో అదానీ కంపెనీ వారి స్మార్ట్ మీటర్స్ బిగించడాన్ని వ్యతిరేకిస్తూ వినియోగదారులతో కలిసి సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని అన్ని కేటగిరీ వినియోగదారుల కు బాగున్న కరెంటు మీటర్లు తొలగించి వినియోగదారుల అభీష్టానికి వ్యతిరేకంగా అదానీ కంపెనీ వారు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తూ విద్యుత్ వినియోగదారులతో కలిసితమ కార్యాలయం టౌన్ సబ్ స్టేషన్ ముందు ఆందోళన చేసి నిరసన తెలియజేసినట్లు ఆయన తెలిపారు. వినియోగదారుల అనుమతి లేకుండా స్మార్ట్ మీటరు బిగించడం అన్యాయమన్నారు. స్మార్ట్ మీటర్ బిగింపు ద్వారా వినియోగ దారులపై విద్యుత్ ఛార్జీలు ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ఎస్‌సి వినియోగదా రులకు ఇచ్చే సబ్సిడీ రద్దు అవుతుందన్నారు. విద్యుత్ వినియోగదారుల కు ఉన్న క్రాస్ సబ్సిడీ రద్దు అవుతుందని, నాడు లేని విధంగా అధిక కరెంటు వాడే సమయం రాత్రి 6 గంటల నుండి 10 గంటల వరకు రేటు వసూలు చేసే అవకాశం ఉందన్నారు. పగలు ఒక రేటు రాత్రి ఒక రేటు విధించే విధంగా మీటర్లు ఉన్న ఇలాంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలు ఈ స్మార్ట్‌మీటర్ల వల్ల వినియోగ దారుల ఏర్పడుతుందని అదానీ స్మార్ట్ మీటర్లను బిగించే నిర్ణయాన్ని విద్యుత్ యాజమాన్యం రద్దు చేయాలని సిపిఎం ప్రజల పక్షాన కోరుతుందని తెలియజేశారు. ఇప్పటికే బిగించిన అన్ని కేటగిరీల స్మార్ట్‌మీటర్లను వెంటనే తమ సిబ్బంది ద్వారా తొలగించాలని కోరారు. ప్రజలు వినియోగ దారుల నుండి అనుమతి పత్రం లేకుండా ఇప్పటికే బాగున్న మీటర్‌ను తీసి స్మార్ట్ మీటర్ పెట్టవద్దు.. అని అన్నారు. ప్రజలను వినియోగదారులను బెదిరించి మోసపు మాటలు చెప్పి అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రయత్నిస్తే ప్రజలను వినియోగదారులను పౌర సంఘాలను కలుపుకొని తీవ్రంగా ప్రతిఘటిస్తామని సిపిఎం తరపున హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.వి. శివప్రసాద్, ఆత్మకూరు నాగయ్య, ఎం.నాగేంద్ర, వాగాల శ్రీహరి, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, వెంకట రామిరెడ్డి, రమణయ్య, తదితరులున్నారు.


బాడిగుడిపాడులో తీవ్ర ఉద్రిక్తత..

ప్రజాశక్తి-దగదర్తి



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

దగదర్తి మండలం బాడిగుడిపాడులో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు సామాజిక వర్గాల మధ్య రేగిన చిచ్చు చిలికిచిలికి గాలివానగా మారింది. దాంతో గ్రామం మంగళవారం నివురుగప్పిన నిప్పులా మారింది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కూలీనాలీ చేసుకుంటూ జీవన సాగిస్తున్న మల్లి తిరుపతయ్యకు, అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తాళ్ళూరి వెంకటరమణయ్య, గద్దె శ్రీహరిలకు రెండు రోజుల క్రితం ఐస్‌బండి విషయంలో చిన్న గొడవ జరిగింది. వడ్డెర కులస్థులు ఐస్‌బండి ఆపితే రోడ్డుపైనే ఎలా బండి నిలుపుతావంటూ టిడిపి జనసేన యాదవ సామాజిక వర్గానికి చెందిన శ్రీహరి, వెంకట రమణయ్య, తదితరులు గొడవకు దిగారు. దాంతో పక్కనే ఉన్న ఓ మహిళ సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా టిడిపి, జనసేన వర్గీయులు విచక్షణా రహితంగా దాడి చేయడంతో మహిళకు గాయాలయ్యాయి. దాంతో స్థానికులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని సర్దిచెప్పారు. ఈ విషయాన్ని మనసులో పెట్టు కున్న యాదవ వర్గీయులు వెంకట రమణయ్య, శ్రీహరి మరోఇద్దరితో కలిసి వ్యవసాయ పొలంలో పని చేసుకుంటున్న వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మల్లి తిరుపతయ్యపై దాడి చేశారు. విచక్షణా రహితంగా దాడి చేయ డంతో తిరుపతయ్య తీవ్రంగా గాయపడ్డాడు. సమీప పొలాల్లోని ఇతర రైతులు కేకలు వేస్తూ రావడంతో టిడిపి, జనసేన వర్గీయులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. గాయపడిన తిరుపతయ్య ను నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. కాగా ఈ విషయంపై బాధిత కుటుంబ సభ్యులు దగదర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



షేక్.రఫీ నియామకం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన మైనారిటీ కుటుంబానికి చెందిన షేక్ రఫీని దళిత, గిరిజన సంఘాల జెఎసి జిల్లా యువజన మైనార్టీ అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు రాష్ట్ర దళిత గిరిజన బిసి మైనారిటీ సంఘాల స్థాపకుడు ఫౌండర్ పాలకీర్తి రవి పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఎఎస్‌పేట దర్గా ప్రాంతంలో జిల్లాకు సంబంధించిన దళిత గిరిజన సంఘాల జెఎసి నూతన కమిటీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకంగా ఉందని, అందులో భాగంగా జిల్లా మైనార్టీ యువజన అధ్యక్షుడిగా షేక్ రఫీని, రాజవోలు గ్రామానికి చెందిన షేక్ ఖాజా హుస్సేన్ మండల మైనారిటీ అధ్యక్షుడుగా నియమించా రన్నారు. పదవి తీసుకోవడం అంత ఆషామాషీ కాదని, మండలంలోని ఎస్‌సి, ఎస్‌టి బిసి మైనారిటీ సోదరుల సమస్యలను, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, ఏ పార్టీ వారి అయిన అందరినీ సమర్థిస్తూ చూడాలన్నారు. జెఎసి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల.మస్తాన్ బాబు మాట్లాడుతూ ఎస్‌సి ఎస్‌టి మైనారిటీ బిసి కులాలకు వారికి ఎక్కడా అన్యాయం జరగకుండా, ఇంట గెలిచి రచ్చ గెలిచే చందంగా మొదటిగా కులాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎవరికీ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత మన జెఎసికి ఉందని వ్యాఖ్యానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన షేక్.రఫీ మాట్లాడుతూ జిల్లాలో దళిత గిరిజన బిసి మైనార్ట సోదరులకు ఎలాంటి సమస్యనైనా త్వరిదిగతన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర జెఎసి మహిళా అధ్యక్షురాలు చల్లా మాధవి, జెఎసి రాష్ట్ర చైర్మన్ సముద్రాల.దావీద్, దళిత యూత్ అధ్యక్షుడు తుమ్మ.వాసు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పర్యవేక్షణ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో జరుగుతున్న గృహ నిర్మాణాల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామాల్లో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణంలో ఉన్న ఇళ్లకు రావాల్సిన పేమెంట్స్ త్వరితగతిన వచ్చే విధంగా ఎప్పటికప్పుడు ఎంబుక్స్‌లో నమోదు చేయాలన్నారు. హౌసింగ్ నిర్మాణాలలో భాగంగా చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. స్లాబ్ పూర్తిచేసిన ఇళ్లను త్వరగా కంప్లీట్ చేసే విధంగా లబ్ధిదారులతో మాట్లాడి వారిని ప్రోత్సహించి పూర్తి చేయించాలని కోరారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ కూడా ఈ విషయమై పర్యవేక్షిస్తున్నందున ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారికి సహకరించాలని ఎంపిడిఒ కోరారు. పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులను మోటివేట్ చేసి వారు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునే విధంగా సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట గ్రామంలో దర్గా సెంటర్లోని తిప్ప పైన రూ.50 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన జిఎల్‌ఆర్ఎస్ వాటర్ ట్యాంక్ కోసం ఆర్డబ్ల్యూఎస్ ఎఇ చంద్రశేఖర్ రెడ్డి స్థల పరిశీలన చేపట్టారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఖాదర్ వలీ, సర్పంచ్ తాజునిస్సా భర్త షేక్ జిలానిభాషా, వార్డ్ మెంబర్ షకీల్ పాల్గొన్నారు.



స్థల పరిశీలన చేపడుతున్న అధికారులు

పలుచోట్ల నులిపురుగుల నివారణ దినోత్సవం



ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పిల్లలు కడుపులో క్రిముల వల్ల (పొట్టలో నట్టలు) కలిగే అనారోగ్య సమస్యలను అంతం చేయుటకు భారత ప్రభుత్వం 2015వ సంవత్సరం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమం ప్రారంభించారని డాక్టర్ షేక్ అస్మా అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్ అంగన్‌వాడీ స్కూల్, ఎంపిపి స్కూల్ వెళ్లి నిలుపురుగులు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ సుధాకర్, పార్వతి, రవీంద్రారెడ్డి, ఎఎన్ఎంలు మాధవి, సుష్మా లక్ష్మీదేవి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జవహర్ నవోదయ విద్యాలయంలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా ఆరు నెలలకోసారి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని తద్వారా విద్యార్థులు రక్తహీనతకు గురి కాకుండా ఉంటారని తెలిపారు. పోలిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో వైద్యాధికారి డాక్టర్ షేక్ మష్కర్ అహ్మద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి షేక్.జావీద్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో వైద్యాధికారులు శ్రీనివాసులు రెడ్డి, అశోక్ కుమార్ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డిఎంహెచ్ఒ ఖాదర్ వలీ, ప్రిన్సిపాల్ సుమతమ్మ పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ దినోత్సవంపై అవగాహనా కల్పించారు. విద్యార్థుల కు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. 1 నుండి 18 సంవత్సరాల పిల్లలు తప్పని సరిగా ఈ మందులను వేసుకోవాలని సూచించారు. మండలంలో 7600 మందికి నులిపురుగు నివారణా మాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు బోయమడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించు కుని విద్యార్థులందరికీ అల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఒ జి.గోపి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, వారి సిబ్బంది సిహెచ్ఒ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. విద్యార్థులకు దీని పైన పూర్తి అవగాహనను కల్పించారు. టీచర్స్, ఆశా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల ప్రకారం జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి, "నేషనల్ డీ వార్మింగ్ డే" ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మల్యాద్రి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ వి.వసుంధరా దేవి, జనతాపేట నార్త్ హెల్త్ సెక్రటరీ ఎమ్.సుహాసిని, ఆశా కార్యకర్త స్వరూప, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విశ్వోదయ రెక్టార్ శడి.వినయ కుమార్ రెడ్డి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి అభినందించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బోగోలు మండలంలో కప్ప రాళ్ల తిప్ప గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాల, ముంగుమూరు పంచాయతీ లోని ఎంపిపి పాఠశాల, బోగోలు పంచాయతీ రాజా వీధిలో ఉన్న ఎంపిపి పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, జువ్వలదిన్నె ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ జిహారిక వారి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బెండజోల్, నులిపురుగుల నివారణ టాబ్లెట్లను అందజేశారు. గురుకుల పాఠశాలను రాష్ట్ర వైద్య పర్యవేక్షకులు రామ్మోహన్ సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో పిహెచ్ ఎన్. పద్మావతి, సిహెచ్ఒ నజీమ్ మునిసా, ఎఎన్ఎంలు మార్తమ్మ, కోటేశ్వరమ్మ, మంగమ్మ, ఆశా వర్కర్లు, లావణ్య, దయామని, ఆరోగ్య సిబ్బంది పాపారావు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి మూడు నెలలకొకసారి తప్పక వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గీతాంజలి డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.మహేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.మురళీకృష్ణ, అధ్యాపకులు, విభాగాధిపతులు విద్యార్థులున్నారు.

పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి కోవూరు



కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న ఎపిఎస్‌ఆర్‌టిసి జోనల్ వర్క్‌షాప్‌లో మంగళవారం మధ్యాహ్నం భోజన విరామం సమయంలో ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జోనల్ నాన్ ఆపరేషన్ కార్యదర్శి ఎం.ఎల్లయ్య మాట్లాడుతూ వేతనాల సవరణ అయిపోయి రెండు సంవత్సరాలు పూర్తయినందున వెంటనే ఐఆర్ ప్రకటించాలన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాడ్యుటీ, ఎన్కాష్మెంట్ చెల్లింపులు తక్షణమే చేపట్టాలన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆర్‌టిసిలో పదోన్నతులు లేవని, వెంటనే వాటిని ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జిఒ ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులను మంజూరు చేయాలన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను స్వయంగా ప్రభుత్వం లేదా సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్‌డి సాజుద్దీన్, జెడ్ డబ్ల్యూఎస్ కార్యదర్శి కె.సుధాకరరావు, అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, టిఆర్‌ఎస్ కార్యదర్శి అర్వి భాస్కరరావు, అధ్యక్షులు కెవి్రావు, స్టోర్స్ కార్యదర్శి వి. దయాకర్, అధ్యక్షులు పి.బ్రహ్మయ్య, తదితరులు ఉన్నారు.

ఆస్పత్రికి ఉచిత సేవలందిస్తా..

- ప్రముఖ వైద్యులు డాక్టర్ జ్యోతిప్రకాష్ రెడ్డి

ప్రజాశక్తి-కావలి

కావలి రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న తలసేమియా డే కేర్ సెంటర్‌కు తన వైద్యసేవలు ఉచితంగా అందిస్తానని విజయవాడలోని రమేష్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జ్యోతి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రిని సందర్శించారు. నిర్వాహ కులు ఆయన చేతుల మీదుగా తలసేమియా వారియర్స్ (తలసేమియా బాధిత చిన్నారులు)కు మందులు, పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మిత్రుడు డాక్టర్ పామూరు శ్రీధర్ లాగానే ఉచిత సేవలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ కె.హరినారప రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్, రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టి రమ్య, తలసేమియా నిర్వహణ కమిటీ సభ్యులు కల్లయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి పాల్గొన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కావలి



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) - కావలి ప్రాంతీయ మండల శాఖల ఆధ్వర్యంలో మంగళవారం 26వ ఎస్.టి.ఎఫ్.ఐ (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కావలి ప్రాంతీయ కార్యాలయంలో ఎస్.టి.ఎఫ్.ఐ జెండాను జిల్లా కార్యదర్శి ఐ.హెచ్.ఎల్. ప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి బెల్లం మాధవరావు, కలిగిరి మండల జిల్లా కౌన్సిలర్ గాదిరెడ్డి మురళీకృష్ణ, బోగోలు మండల గౌరవ అధ్యక్షులు జె.ఆంజనేయులు, ట్రెజరర్ కె.శ్రీనివాసులు, కావలి పట్టణ అధ్యక్షులు శ్రీ. బ్రహ్మారెడ్డి, కొండాపురం మండల ప్రధాన కార్యదర్శిరమణయ్య, కావలి డివిజన్‌లోని అన్నీ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు, మండలాల బాధ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యు.టి.ఎఫ్. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యు.టి.ఎఫ్., ఎస్.టి.ఎఫ్.ఐ. గీతాలు ఆలపించి యూ.టీ.ఎఫ్. అమరవీరులకు అంజలి ఘటించి వారికీ ఘనంగా నివాళులు అర్పించారు.

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కావలి :



నెల్లూరులోని అన్నమయ్య సర్కిల్ సమీపంలోని ఒవెల్ స్కూల్‌లో 10వ తేదీ ఆదివారం జరిగిన 5వ నెల్లూరు జిల్లా యోగా ఆసన క్రీడా పోటీలు, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలలో, కావలి పాతూరు మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు అండ్ ఈవెంట్స్: సమీర్ (6వ తరగతి) - సుపైన్ (1స్ట్) - స్టేట్, ఆర్టిస్టిక్ పెయిర్ (1స్ట్), ఫార్వర్డ్ బెండింగ్ (3ర్డ్) అలకానంద (6వ తరగతి), కేశవప్రియ (6వ తరగతి) - రి థెమిక్ పెయిర్ (1స్ట్) భాను ప్రకాష్ (6వ తరగతి) - ట్విస్టింగ్ బాడీ (3ర్డ్) - స్టేట్, సుపైన్ (2న్డ్), ఆర్టిస్టిక్ పెయిర్ (1స్ట్) - స్టేట్జ్యోయా (6వ తరగతి), సాయి శ్రుతి (6వ తరగతి) - ఆర్టిస్టిక్ పెయిర్ (2న్డ్) స్టేట్మోక్షా (6వ తరగతి) - సుపైన్ (3ర్డ్) ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత మాట్లాడుతూ యోగా పోటీల్లో విద్యార్థులందరూ అద్భుతమైన ప్రతిభ కనబరచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం మా పాఠశాలకు గర్వ కారణం" అని తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు కృషి చేసిన పీ.డీ. వెంకట సుబ్బయ్యను హెచ్.ఎమ్., ఉపాధ్యాయులు అభినందించారు.